## మొదటి **పాఠము** :రక్షణ నిశ్చయత (ఆత్మీయ జననము )


.అభినందనలు !!నీవు పరలోక తండ్రి యొక్క బిడ్డవు !నీవు దేవునితో నూతన సంబధాన్ని కలిగి ఉన్నావు మరియు అయన యొక్క వాగ్దనములన్నిటిని నీవు పొందు కోవచ్చు .



**I. మనము దేవునితో సంభంధమును కోల్పోయాము**


పాపము యొక్క ఫలితము ఏమిటి ? యొషయ 59:2 చెపుతుంది :

మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు.




II. **రక్షణ మార్గము**

యేసు మరణము +విశ్వాసము +పశ్చాత్తాపము =రక్షణ



యేసు మరణము : రోమా  4:25 ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింప బడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.

విశ్వాసము : అ.కా 16:31 అందుకు వారుప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పి

పశ్చాత్తాపము :యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

దేవుడు నిన్ను రక్షించడానికి తన భాగము తా ను చేసినాడు ?  అవును
/కాదు
మరి నివు చేయవలిసినది నివు చేసినావా ?
అవును/కాదు

!నీవు నమ్మినట్లైతే  నీవు రక్షింబడతావు

**నీవు నూతన సృష్టివి :**

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;- 2 కోరింది  5:17 యేసుని నమ్మిన తర్వాత ఎలాంటి మార్పును  నీవు అనుభవించినావు ___ సమాధానము

___ దేవుని ప్రేమను  అనుభవించుట
___ బైబిల్ చదవాలని కోరిక కలిగి ఉండడము
___ ఇతరులను గూర్చి శ్రద్ధ కలిగి ఉండడము
___ నా  పాపముల గూర్చి జాగ్రత్త కలిగి ఉండడము
___ నా  హృదయము లో వెలుగు అనుభవించడము



**IV.** నేను ఇప్పటికి రక్షించబడి ఉన్నానా?

1 యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

. మనము కావాలని పాపమూ చేస్తూ పశ్చాత్తాపడకుండా ఇంకా పాపమూ చేస్తూ ఉంటే మనము క్షమించబడము. హెబ్రీ 10:26 "మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాప ములకు బలి యికను ఉండదు గాని" అని చెపుతుంది .

తిరిగి మనము పాపమూ చేస్తే ఎం చేస్తాము ?

___ మన పాపములు దాచి పెట్టి నిర్లక్ష్యము గా ఉంటాము

___ పశ్చత్తాప పడి దేవుని క్షమాపణ కోరుకోవాలి



5. నీ ఆత్మీయ జన్మ దినము

<u>ఆత్మీయ జన్మ దిన పత్రము</u>

**V.**

ది.-------------

రోజున --------------------------అను

నేను ,

ఏసుక్రీస్తు ప్రభువుని సొంత రక్షకుడిగా అంగికరించాను .ఆయన నా పాపములు క్షమించి నా ప్రభువుగా ఉండి నన్ను తన ఆధీనములోనికి తీసుకున్నారు .ఇప్పుడు నేను దేవుని యొక్క బిడ్డ గా నూతన సృష్టి గా మార్చబడ్డాను .అయన తో నూతన జీవితాన్ని ప్రారంభించాను.


సంతకము/



ఈ రోజు ని ఆత్మీయ జన్మ దినము నీకు శుభాకాంక్షల....!!

## రెండవ పాఠము :ప్రార్ధనను అర్ధము చేసుకునుట (ఆత్మీయ ఊపిరి పీల్చుకునుట )

అప్పుడే పుట్టిన పసి పిల్లలకు ఊపిరి చాల అవసరము .ప్రార్ధన కూడా నీ ఆత్మీయ జీవితములో ఊపిరి పిల్చుకోవడము వంటిది .ప్రార్ధన అనేది దేవునితో మాట్లాడడము .



I. **మనము ప్రార్ధన ఎందుకు చేయాలి** ?

A. ఇది దేవుని అజ్ఞ.యేసు ప్రభు వారు తన శిష్యులకు ఎడతెగక ప్రార్ధన చేయమని చెప్పారు .

B. ఇది మన తండ్రైన దేవుని తో మన సంభాధాన్ని అభివృద్ధి చేస్తుంది .ప్రార్ధన అనేది ఇచ్చుట మరియు తీసుకోవడము .

<u>మనము దేవునికి ఇస్తాము .</u>



- స్తుతి
- ప్రేమ
- సమస్యలు
- పాపము
- సమాధానము
- నిరిక్షణ
- క్షమాపణ
- సమాధానము

ఫిలిప్పి4:6-7 “దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి

తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును.

2.**ఎలా ప్రార్ధన చేయాలి (ప్రార్ధన పైఖరులు )-గుర్తుంచుకోవడానికి ఇవి చేయండి .**

అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; - యాకోబు 1:6

**(తల వద్ద సూచన)**



మీరాశించుచున్నారు గాని మీకు దొరకుటలేదు; నరహత్యచేయుదురు మత్సర పడుదురు గాని సంపాదించుకొనలేరు; పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడుగనందున మీ కేమియు దొరకదు. మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరకుటలేదు.
యాకోబు 4:2-3

(**హృదయము వద్ద సూచన**) శుద్ధ హృదయముతో మనము ప్రార్ధించాలి.హృదయ పరిశిలన చేసుకోవాలి (పాపము లు ఒప్పుకుని & మన ఉద్దేశాలను పరిశీలించుకోవాలి .



“మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలంకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగిన వని యెరుగుదుము.

1

యోహాను 5:14

**(పైకి సూచన )**



“మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలంకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగిన వని యెరుగుదుము.

వదిలిపెట్టకుండా అడుగుతూ ఉండాలి . లూకా 18:1 – 8

**( ప్రాధేయ పడుతూ చేతులు జోడించి ఊపాలి .)**

లూకా *18:1 - 8* కథను చెప్పండి .



## III. **సమర్ధవంతమైన ప్రార్ధనలకు సూచనలు**


-  యేసు నామములో ప్రార్ధించాలి
-  స్నేహితుని తో మాటల్లుతున్నట్టుగా సహజముగా ప్రార్ధించాలి
-  రోజులో ఏ సమయమందైన ప్రార్ధించాలి .
-  ఎక్కడైనా ప్రార్ధించాలి .

## మూడవ పాఠము: అనుదిన ధ్యానములు (ఆత్మీయ ఆహారము)

అనుదినము  బైబిల్ చదువుతూ ఆరాధాన చేయడము ద్వార మన అత్మీయ ఆహారమును  పొందుకో గలుగుతాము .దేవుని తో మంచి సంభందము కలిగి ఉండాలంటే ప్రతిదినము అయన కు మనము సమయము కేటాయించాలి .



కంఠత వాక్యము :మత్తయి 6:33 “మొదట ఆయన నీతి ని అయన రాజ్యాన్ని వెదుకుడి ”




I. **అనుదిన ధ్యానము ఎందుకు**


- దేవుణ్ణి ఆరాధించడానికి  (దేవుడు నన్ను ఆహ్వానిస్తాడు .)
- దేవునితో మాట్లాడడానికి (దేవుడు వింటాడు )
- దేవుని దగ్గర నుండి వినడానికి (మనము వింటాము )
- మన ఆత్మీయ జీవితములో బలపడడానికి (మనము విధేయత చూపించి ఎదుగుతాము .)

II. **మన వైఖరి**

- దేవుని కొరకు ఆకలి దప్పులు కలిగి ఉండాలి (కీర్తన 42:1-2)







**III.** ఎప్పుడు **?** కీర్తన 119:147-148 పెందలకడనే , మధ్యరాత్రి , అన్ని వేళ ల

**IV.**

బైబిల్ నుండి ఉదాహరణ

- చరిత్ర లో శక్తివంతమైన స్త్రీ పురుషులు దేవునితో మంచి సమయాన్ని కలిగి ఉన్నారు .యేసు ప్రభు కూడా తరచు తండ్రి అయిన దేవునితో సమయాన్ని గడిపేవారు . మార్కు 1:35.

అబ్రహాము ,దావీదు ,దానియేలు మరియు ఏసుప్రభువు లు ఉదయాన్నే దేవునితో సమయాన్ని గడిపేవారు .

V. **నీకు అవసరమైనవి ?**

- బైబిల్ - వ్రాయబడినది లేదా వినేది .
- పెన్ను మరియు పుస్తకము
- నిశబ్దమైన ప్రదేశము
- సమయాన్ని నిర్దేశించుకోవాలి






**VI.** ఎలా ?

మన పాపములు ఒప్పుకొని  హృదయ  శుద్ధి చేసుకోవాలి



దేవుణ్ణి వెదకాలి –వాక్యము చదువుతూ లేదా వింటూ ,లేదా పోయిన వారము యొక్క బైబిల్ కథను గుర్తుచేసుకోవాలి .





దేవుని యొక్క ప్రత్యక్షత కొరకు  మరియు విధేయత కొరకు ప్రార్థించాలి .



దేవుడు మాట్లాడిన  దానికి విధేయత చూపించాలి .



**VII.**  తీర్మానము

ప్రతిదినము దేవునితో సమయము గడపడానికి తీర్మానిం చుకుంటావా ?  అవును /కాదు

ఎప్పుడూ?

ఎక్కడ ?


<u>**నాల్గవ పాఠము :సంఘము (నీ యొక్క ఆత్మీయ కుటుంబము)**</u>


I. **కుటుంబము**

ఎప్పుడైతే యేసు ప్రభువును
అనుసరిస్తావో అప్పుడు నుండి
దేవుని యొక్క కుటుంబములో
కలుస్తావు . దేవుడు మనకు
పరలోక తండ్రిగా యేసును
నమ్మిన ప్రతి ఒక్కరు మన
సహోదరి సహోదరులుగా  ఉంటారు
సంఘమును బైబిల్ ఆత్మీయ
కుటుంబముగా  వర్ణిస్తుంది .
సంఘము అంటే భవనము
,స్థలము కాదు కొంతమంది
విస్వాసుల సహవాసము .




**II.** ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. (రోమా  12:4-5)





III. **క్రీస్తు యొక్క శరిరము ;లేదా సంఘము ఏమి చేస్తుంది ?**

ఆరాధన సహవాసము భోదించడము పరిచర్య సువార్తను ప్రకటించడము


    

విశ్వాసులంతా క్రమము తప్పకుండా ఎందుకు కలుసుకోవాలి?____________________

## IV. సంఘము యొక్క మూడు రకాలైన భాద్యతలు (క్రీస్తు సంఘము )

### 1. బాప్తిస్మము

రోమా 6:4 కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. బాప్తిస్మము అనునది యేసు తో మన యొక్క ఐక్యతను కనపరస్తుంది .యేసు ప్రభువారు మనకు మాదిరిగా బాప్తిస్మము తీసుకున్నారు ,కాబట్టి మనము కూడా బాప్తిస్మము తప్పనిసరిగా తీసుకోవాలి .



- బాప్తిస్మము మన విశ్వాసాన్ని పూర్తీ చేస్తుంది .
- బాప్తిస్మము మన విశ్వాసాన్ని ప్రకటిస్తుంది
- బాప్తిస్మము మన విశ్వాసాన్ని నిర్ధారిస్తుంది .
- బాప్తిస్మము మన విశ్వాసమునకు సాక్ష్యము
- బాప్తిస్మము అనునది ప్రతి శిష్యునికి అజ్ఞ మరియు ప్రాముఖ్యమైన మెట్టు .

### 2. ప్రభు రాత్రి భోజనము

ప్రభురాత్రి భోజనము జరపమని తన శిష్యులకు యేసు ప్రభువారు చెప్పారు (మత్తయి 26:17-19, 26-30)





ప్రభు యొక్క మరణము మరియు మనలను క్షమించిన విధానమును జ్ఞాపకము చేసుకోవడానికి ,మన క్రియలు మరియు విశ్వాసము లు స్వపరిక్ష చేసుకోవడానికి ఉపయోగపడుతుంది .

(1 కోరింది 11:23-29)





3. **దేవునికి ఇచ్చుట :** ,కాలము ,డబ్బు ,తలాంతులు

- కానుకలు (కృతజ్ఞత కానుకలు దేవునికి ఆరాధన భావముతో చెల్లించాలి )
- దశమభాగము (10% దేవునికి మనము

కై చెల్లించ వలిసినవా రమై యున్నాము . )

మాలకి 3:8-10 –దేవుని యెద్ద దొంగిలింపక
నా మందిరములో ఆహారముండునట్లు
పదియవభాగమంతయు మీరు నా
మందిరపు నిధిలోనికి తీసికొనిరండి"

**ఈ వారము సంఘము లో ఉండడానికి తిర్మానము చేసుకోండి . ఈ మూడు ప్రాముఖ్యమైన విషయాలు చేయడము ప్రారంభించండి .**

## ఐదవ పాఠము:దేవుడు మన పరలోకపు తండ్రి

ఒక క్రొత్త ఆత్మీయ బిడ్డకు కుటుంబము యొక్క పెద్ద ఎవరో అర్ధముకావాలి ,అలాగే వారి యొక్క పరలోక తండ్రి ఎవరో వారికి తెలియాలి ,పరలోక తండ్రి ప్రేమిస్తాడు ,భద్రపరుస్తాడు ,అవసరతలు తీరుస్తాడు మరియు తన పిల్లలకు తర్ఫీదునిస్తాడు .



బైబిల్లో పరలోకపు తండ్రి వ్యక్తిత్వాన్ని గూర్చిన ఉపమానములు ఎన్నో ఉన్నాయి .ఈ **పాఠము** వాటిల్లో కొన్ని వాటిని పరిచయము చేస్తుంది .



### I. పరలోక తండ్రి యొక్క ప్రేమ

యిర్మియా 31:3 దేవుడు శాశ్వతమైన ప్రేమతో నిన్ను ప్రేమిస్తున్నాడు

లూకా 15:11-24 తప్పిపోయిన కుమారుడు మరియు ప్రేమగల తండ్రి గుర్చిన కథ ను చెపుతుంది .దీనిని చదవండి .

ఈ కథ లో దేవుడు తండ్రి లా ఎలా ఉన్నాడు ?



### 2.పరలోక తండ్రి మనలను భద్రపరచడము

దానియేలు గ్రంధములో పరలోకపుతండ్రి ఎలా అ ముగ్గురు యవ్వనస్తులను కాపాడి



భద్రపరచాడో మనకు తెలుస్తుంది (దానియేలు
3) దేవుడు నిన్ను ఎలా కాపాడినాడు ?

**3. పరలోకపు తండ్రి మన అవసరతలు తీర్చడం**

ఫిలిప్పి 4:19 ప్రకారం కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.

?

దేవుడు నీ అవసరతలో నిన్ను ఆదుకున్న సందర్భము తెలియజేయుము?
మత్తయి 14:13-21 లో దేవుడు అద్భుత రీతిగా ఆకలిలో ఉన్న వారికి ఎలా భోజనము ఏర్పరిచినాడో మనకు తెలియజేస్తోంది .

దేవుడు నీకు కూడా సమకూర్చ గలడా?

**4 .పరలోక తండ్రి యొక్క క్రమశిక్షణ మరియు తర్ఫీదు**

హెబ్రీ 12:6 ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాంషించు ఆయన హెచ్చరికను మరచితిరి.

దేవుడు దేవుడు మనలనుండి విధేయతను కోరతాడు . మనము ఎప్పుడైతే అవిదేయతతో ఉంటామో మనలను స్నేహితులద్వారా బైబిల్ వాక్యము ద్వారా ,శ్రమల ద్వారా హెచ్చరించి సరి చేస్తాడు .మరియు మన పాపముల యొక్క పరిణామములు మన జీవితములో ఖచ్చితముగా ప్రభావము చూపిస్తాయి.



.తండ్రి అయిన దేవుని హృదయములో ఏది మీకు ప్రాముఖ్యమైనది?

___ ఆయన చూపే ప్రేమ

___ అయన యొక్క  సమకూర్పు

___ అయన యొక్క  కాపుదల

___ ఆయన నేర్పే క్రమ శిక్షణ

## T4T Lesson 6 - Spreading the Gospel (Giving Back to the Family)

Now you are a member of God's family, the church. You need to give back to the family. God calls you to spread the gospel and teach new believers to obey all His ways. Then they can teach even more people about the good news of salvation and then train them also.



There are four types of calls to share the gospel:



1. **Call from Above - from Heaven**

The King commands us to go to those who haven't heard of His salvation.

*"Go into all the world and preach the gospel to everyone."* Mark 16:15

2. **Call from Below - from Hell** Luke 16:27-28
Story of Rich Man in hell





**3. Call from Inside our own heart** Paul felt compelled to spread the good news

*"For if I preach the gospel, I have no reason for boasting, because I am compelled to do this. Woe to me if I do not preach the gospel*!" 1 Cor 9:16

**4. Call from Outside - lost people around us**


Acts 16:9 Paul heard a call in a dream from the man of Macedonia




**Our Responsibility:**

2 Tim 2:2 Tells us that we must not only lead people to Jesus, but train them until they can train others and spread the gospel message:

*"The things which you have heard from me in the presence of many witnesses, entrust these to faithful men who will be able to teach others also."*



Acts 2:46-47 God desires that every disciple of his would spread the gospel and start new groups of disciples.





**Who will you share the good news with this week?**